:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో - 01.07.2021 ::

:: రచన :- శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు ::

:: గానం :- పద్మభూషన్, మహామహోపాధ్యాయ, డా॥ నూకల చిన సత్యనారాయణ - బృందం ::

| | | | |
|---|---|---|---|
| **01.** | పల్లవి : | అనంత మహిముడవు అనంత శక్తివి నీవు ।<br>యెనలేని దైవమా నిన్నేమని నుతింతును ॥ | ॥ అనంత ॥ |
| **02.** | చరణం : | అన్నిలోకములు నీయందు నున్న వందురు నీ ।<br>వున్న లోక మిట్టిదని ఊహించరాదు ।<br>యెన్న నీవు రక్షకుడవు విందరిపాలిటికి ।<br>నిన్ను రక్షించేటివారి నేనెవ్వరి నందును ॥ | ॥ అనంత ॥ |
| **03.** | చరణం : | జీవుల కేలికవు శ్రీ వేంకటేశుడవు నీవు ।<br>వేవల జూచిన వేవేలు యేలిక లేడు ।<br>వేవేలు మునులును వెదకేరు నిన్ను ।<br>నీ వెవ్వరి వెదకేవు నిర్మల మూరితివి ॥ | ॥ అనంత ॥ |
| **04.** | చరణం : | తల్లివి దండ్రివి నీవు తగు బ్రహ్మాదులకు ।<br>యెల్లగా నీ తల్లి దండ్రులెవ్వరందును ।<br>యిల్లిదె వరములు నీ విత్తువిందరికిని ।<br>చెల్లబో నీకొకదాత చెప్పగ జోటేది ॥ | ॥ అనంత ॥ |

\- - -